

సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలి

4 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 03 ఏప్రిల్, 2024 | పేజీలు : 07

వేసవి సెలవులు ముగిసేలోగా

# మరమ్మతు పనులు చేయించాలి

**అమ్మ ఆదర్శ పాఠశాల అమలుపై కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష**



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అమలు, కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని సమావేశ మందిరంలో నీటి పారుదల, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్, టిఎస్ఇడబ్ల్యుఐడిసి, ప్యాకేజీ9 ఇఇలు, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. జిల్లాలో మొత్తం 510 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 309 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల అమలు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎమ్, మహిళా సంఘాలలోని సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ కమిటీ ఆద్వర్యంలో స్కూల్ లలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్న చిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. ఆ కమిటీల ఆధ్వర్యంలో అన్ని మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. జాతీయ బ్యాంక్ లలో ఖాతాలు ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో టిఎస్ఇడబ్ల్యుఐడిసి ఇఇ అనిత సింగనాథ్, డిఇఒ రమేష్ కుమార్, పిఆర్ ఇఇ సూర్య ప్రకాష్, డిఆర్డిఒ శేషాద్రి, ఇరిగేషన్ ఇఇ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలి



5 లో

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా

# పాఠశాల అభివృద్ధి పనులు



జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను మెరుగుపరచడానికి పిల్లల కు మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆద ర్శ కమిటీలు సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి అమ్మ ఆదర్శ కమిటీ ల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహి ళా సంఘాలు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇకపై అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రధానోపాధ్యాయులు, స్థానికగా మహిళా సంఘం సభ్యులు కలిసి అమ్మ ఆదర్శ కమిటీలుగా రూపొందించామని, ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అ ధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో అ మ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక బ్యాంకు ఖాతా ను వెంటనే ప్రా రంభించాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు నిర్ణయం తీసుకున్నమని, పాఠశాలలు పు నః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా , తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల యొక్క న మూనాను ముందస్తుగా ఒక కాగితంపై రూ పొందించుకోవాలని, పాఠశాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని, పాఠశాలలో ఉన్న ఓపెన్ గ్రౌండ్, ఆట స్థలాలు డిస్ట్రబ్ చేయకుండా నూతన భవనాల నిర్మాణం ప్రణాళిక ఉండాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ కమిటీల వద్ద 25 వేల రూపాయల నిధులు అందుబాటులో ఉంటాయని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల కో సం ఖర్చు చేయవచ్చని, 25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఒ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తె లిపారు. పాఠశాల అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు యూనిఫామ్ సైతం మహిళా సంఘాలలో టైలరింగ్ ప్రావీణ్యం ఉన్న వారిచే కుట్టించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి, జి ల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఒ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సేవలు ప్రారంభం

ఎస్‌హెచ్ఒగా ఏసిపి నర్సింహారెడ్డి నియామకం

నేరాలు అరికట్టేందుకు సైబర్ వారియర్స్ టీం

కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో నియంత్రించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా తెలంగాణ స్టేట సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో అన్ని జిల్లాలు, కమిషనరేట్లలో సైబర్ పోలీస్ స్టేషన్‌లను ఇటీవల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర కమిషనరేట్‌కు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌ను కేటాయించగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశామని, మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో (సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్) సేవలు అందుబాటులోకి వచ్చాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఎస్‌హెచ్ఒగా ఏసిపి నర్సింహారెడ్డిని నియమించామన్నారు. బాధితులు నేరుగా వచ్చి వారి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ ఖాతాల్లో గల డబ్బు దోచుకుంటారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు ఫోన్ల ద్వారా పాస్‌వర్డ్, ఓటిపిలు అందించడం, ప్రలోభాలకు గురిచేసే లింకులను క్లిక్ చేయడం వంటి విషయాల్లో ఎప్పటికప్పుడు చాలా అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సైబర్ క్రైమ్ గురైన బాధితులు వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాధితులు టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

**సైబర్ వారియర్స్ టీం ఏర్పాటు**

కమిషనరేట్ వ్యాప్తంగా ఉత్పన్నమయ్యే సైబర్ నేరాలను పోలీస్ స్టేషన్ల వారీగా ఎక్కడికక్కడ అరికట్టి నియంత్రించేందుకు గాను సైబర్ వారియర్స్ టీంను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు టెక్నాలజీపై అవగాహన ఉన్న సిబ్బందిని గుర్తించి వారిని సైబర్ వారియర్‌గా నియమించామన్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించేందుకు గాను వీరిని ఏర్పాటు చేశామన్నారు. సైబర్ కేసుల్లో ఆధారాలు సేకరించి, నేరస్థులను పట్టుకోవడం, వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడడం వీరి ముఖ్య విధిగా ఉంటుందన్నారు.

## ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ప్రజాపక్షం /కాగజ్ నగర్ రూరల్ :** క్లైమేట్ ఛేంజ్ హ్యూమన్ హెల్త్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రభుత్వాదేశానుసారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే మంగళవారం జిల్లాలోని పలు పిహెచ్‌సిలను సందర్శించారు. ఇందులో భాగంగా కాగజ్ నగర్ మండలం, ఈస్గాంలోని పిహెచ్‌సిని సందర్శించి అక్కడి వైద్యాధికారులతో, ఆశాలతో పలు అంశాలపై ముచ్చటించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలపై చర్చించారు. ప్రజలు ఎండవేడి నుండి తమని తాము రక్షించుకునే పద్ధతులని, అలాగే ఎండ దెబ్బ తగిలినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. వేసవిని అధిగమించేందుకు గాను సిహెచ్‌సిలలో, పిహెచ్‌సిలలో, సబ్ సెంటర్ లలో ఒఆర్‌ఎస్‌లు, అందుకు కావలసిన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు రోగులకు తక్షణ చికిత్స అందించే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 737 మంది ఆశాలు శిక్షణ పొంది ఉండాలని సూచించారు. ఎండ తీవ్రతపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఒ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ, ఎఎన్‌ఎంలతో పాటుగా ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో జాబ్ మేళా



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** స్థానిక పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో 05/04/2024 శుక్రవారం రోజున" ఉదయం 9:30 గంలకు క్యాంపస్ డ్రైవ్ ( జాబ్ మేళా ) నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ప్రముఖ కంపెనీలు విప్రో, ఐడిబిఐ బ్యాంక్, జీకే సాఫ్ట్ సొల్యూషన్స్, టీం లీజ్ డిజిటల్ మరియు యన్నిక్ టెక్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో చదివే తృతీయ సంవత్సరం బిఎస్సి,బీకాం విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరు అని తెలియజేశారు.వివరాలకు గాయత్రి డిగ్రీ మరియు పి.జి.కళాశాల, క్రిస్టియన్ కాలనీ,పెద్దపల్లి. వివరాలకు ఈ సెల్ నంబర్లలో 8309594634, 9533166174 సంప్రదించాలని కోరారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ అర్మ్డ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ టి. మధు పీసీ .352 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య లత , కుమారుడు సాయి చరణ్ లకి భద్రత ఎక్స్‌గ్రేషియా 8,00,000 (ఎనిమిది లక్షల రూపాయల) చెక్ ను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్ ,ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఐ హోం గార్డ్స్ మల్లేశం, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు.

## మొదటివారం లోపు ఆసరా పెన్షన్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రతినెల దివ్యాంగులకు మొదటి వారం లోపు పెన్షన్ ఇవ్వాలని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ అన్నారు.మంగళవారం నిర్మల్ పట్టణం లో మాట్లాడుతూ జిల్లాలోని నిర్మల్,బైంసా మున్సిపాలిటీలలో పెన్షన్ లు అందక ఆసరా పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు దివ్యాంగుల ఆసర పెన్షన్ 6వేలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్య హామీ అమలు జేయాలని పేర్కొన్నారు. ఇందులో శివకుమార్,నిషిత,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో మే 13వ తేదీన జరగబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అల్లర్లు లేకుండా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకు ఆసిఫాబాద్ మండలంలోని రౌటసంకేపల్లి, అడ్డగట్ గ్రామాలలో సిఐ సతీష్, సిఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ బద్రిప్రసాద్, ఎస్ఐలు రాజేశ్వర్ , ప్రవీణ్, సిఆర్‌పిఎఫ్ కేంద్ర బలగాలతో సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి ప్రభాకర్ మాట్లాడుతూ ఓటర్లు మద్యం, డబ్బుకు, బహుమతుల ప్రలోభాలకు గురికావద్దని, రాజకీయ పార్టీల నాయకులు ప్రార్థన మందిరాలలో, విద్యాసంస్థలలో ఎలాంటి ప్రచారాలు చేయరాదు అని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1950కు, సి విజిల్ అప్లికేషన్లో ఫిర్యాదులు చేయొచ్చని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని, అదేవిధంగా ఏదైన ఎన్నికల ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1950కి ఫోన్ చేసి కానీ, సి విజిల్ ఆప్ లో కానీ ఫిర్యాదు లు చేయవచ్చు అని తెలిపారు. అనంతరం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/మంథని ;** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో మంథని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాఅలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఎలక్ట్రానిక్ కాంటాలు,ప్యాడీ క్లీనర్‌లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తాగునీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు పండించిన పంటను నాణ్యతతో కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎం శ్రీకాంత్, తహశీల్దార్ రాజయ్య, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఆర్ఐ రాజిరెడ్డి, సివిల్ సప్లై డీటీ రాజేంద్రప్రసాద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జీ మీనా కుమారీ, ఏఈఓలు శివకుమార్, మాళవిక, సహకార సంఘ కార్యదర్శి మామిడాల అశోక్‌కుమార్, ఏఎంసీ సెక్రటరీ సతీష్‌తో పాటు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులు నేర్పింది కెసిఆర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ ఫిరాయింపులు గతంలో నేర్పింది బిఆర్ఎస్ అధినేత కెసిఆరే నని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం ప్రెస్‌భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కెసిఆర్, హరీష్‌రావు, కెటిఆర్‌లు ఏ మొఖం పెట్టుకుని ప్రజల్లో మళ్లీ తిరుగుతున్నారని ప్రశ్నించారు. ధరణి గోల్‌మాల్ వల్ల ఒక లక్ష కోట్ల భూములు గోల్‌మాల్ అయినాయని తెలిపారు. ఒక ప్రాంతంలోని 20వేల కోట్ల విలువ చేసే భూములు కెటిఆర్ ఇండస్ట్రీలోకి వెళ్లిపోయాయని ఆరోపించారు. ధరణి సమస్యల మూలంగా రైతులు ఇంకా చనిపోతూనే ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇంకా కెసిఆర్, హరీష్‌రావు, కెటిఆర్‌ల మాయమాటల్లో పడొద్దన్నారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లు, జర్నలిస్టులు, సినిమా హీరోలు, హీరోయిన్లు, ప్రముఖ నాయకులు ఫోన్లు టాపింగ్ చేసి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడి బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలను దోపిడీ చేసిందని ఆరోపించారు. టిఆర్ఎస్ నుంచి వెళ్లిపోతున్న వాళ్లను కుక్కలని కెసిఆర్ మాట్లాడడం చూస్తేనే అర్థమవుతోందని, ఆ పార్టీలో ఉన్నవాళ్లందరినీ మనుషుల్లాగా చూడకుండా కుక్కల్లాగా చూస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని ధైర్యంగా చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. కరువుకు కాంగ్రెస్ కారణమని బిఆర్ఎస్ నేతలు ఆరోపించడంలో అర్ధం లేదన్నారు. దేశంలో రాహుల్ గాంధీ, తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వం అవసరమన్నారు. సమావేశంలో చంద్రయ్య, సిరి శ్రీధర్, బాపురెడ్డి, నరసయ్య, రవిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం... కార్మిక పాలసీ ప్రకటించాలి



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాసిన బహిరంగ లేఖ కరపత్రాలను మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని,5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రాష్ట్రంలో పారిశ్రామిక కార్మిక పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని, దీనికి రాష్ట్రంలోని కార్మిక సంఘాల అందరితో ముఖ్యమంత్రి చర్చించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్ ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖ రాయడం జరిగిందని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మిక సంఘాల నాయకులను చర్చలకు పిలిచి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొని, కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు చిలుముల లక్ష్మ ణ్, నాయకులు మహంకాళి మల్లేష్, ఆరేపల్లి సురేష్, లక్ష్మి , లలిత, పద్మ, చిలుముల రామ్మూర్తి, పోచయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరి పొట్ట దశలో ఉండగానే ముందస్తుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు మాట్లాడుతూ ఎల్లూర్, కొండపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బెజ్జూర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ఏ గ్రేడ్ రకానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ను ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోస పోకుండా వరి కోనుగోలు కేంద్రాలల్లో మాత్రమే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దవరి (ఆర్ఐ) గోపాల్, సిఇఒ వెంకటేశ్వర్ గౌడ్, సిబ్బంది సంజీవ్, జలపతి, విజయ్, రైతులు తోగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతి మిస్సింగ్ కేసు నమోదు

**ప్రజాపక్షం/దహేగాం/ పెంచికల్ పెట్ :** దహెగాం మండలంలోని ఒడ్డుగూడ గ్రామానికి చెందిన కూడె శిరీష మార్చి 31న ఇంటినుండి వెళ్లిపోయింది. బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో మంగళవారం తండ్రి దేవాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కందూరి రాజు తెలిపారు.

## గో సంరక్షణ చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/మంథని ;** గోవుల సంరక్ష ణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రపురి గౌతమేశ్వర గోశాల చైర్మన్ స్రవంతి విద్యాసాగర్ మంథని ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. రంజాన్ పండుగ సందర్బంగా మంథనితో పాటు పరిసర గ్రామాల నుంచి గోమాతలను అక్రమంగా తరలించడంతో పాటు గో హత్యలు చేసే అవకాశాలు ఉన్న క్రమంలో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. గోవుల రక్ష ణకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్బంగా కోరారు,వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్పీఆర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మత్స్యసహకార సంఘ జిల్లా డైరెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మంథని ;** ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ జిల్లా బాడీ ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన పోతరవేని క్రాంతి కుమార్‌ను మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్‌పేటకు చెందిన ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు మత్స్య పారిశ్రామిక సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని క్రాంతి కుమార్ ఈసందర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు పోతరవేని లక్ష్మిరాజం, సబ్బని సమ్మయ్య, పోలు కనకరాజు,కుంట బద్రి, పోలు శివ, గుండ రాజు, బొజ్జ శ్రీనివాస్, బయ్య లింగయ్య, సబ్బని శంకర్‌తో పాటు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగు నీటి నివారణకు చర్యలు



**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** వేసవిలో తాగు నీటి కొరత తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎంపీడీవో లక్ష్మ ణ్ పేర్కొన్నారు. మండలంలోని సల్యాద గ్రామపంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామమైన జుగ్నపూర్‌లో మంగళవారం అధికారులు సంద ర్శించారు. గ్రామంలోని చేతి పంపులు, మిషన్ భగీ తర ట్యాంక్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తాగు నీటిని వృథా చేయ కూడదని, పొదుపుగా వాడుకోవాలనీ సూచించారు. ఎండలు మండి పోతున్న నేపథ్యంలో అత్యవసర పనులు ఉంటేనే బయటకు వెళ్లాలనీ ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యుఎస్ అధికారు లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఉత్సాహానికి ప్రతీకగా అల్ఫోర్స్ 'సమ్మోహనం'

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆద్వర్యంలో కరీంనగర్‌లోని రేకుర్తిలో గల శుభమ్ గార్డెన్లో 'సమ్మోహనం' పేరిట నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహానికి ప్రతీకగా నిలిచింది. ముఖ్య అతిధిగా హాజరైె అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం ఆదర్శమని, విధ్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా ఉండాలన్నారు. ప్రతి విధ్యార్థి బాల్యదశ నుంచే మేధాశక్తిని పెంపొందించుకుని విషయాలలో నిమగ్నమై ఇతరులతో పోటీపడి వారిలో ఉన్నటువంటి పోటీతత్వంతో పోల్చుకుని ఆదర్శవంతంగా నిండాలని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైన రంగంలో వనరులు, ప్రోత్సాహం అందించడంతో పాటు వారికి ఉపశమనం కలిగించడానికి పలు వినోద కార్యక్రమాలు పాల్గొనేలా చూడాలని సూచించారు. తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చి అత్యుత్తమ లక్షణాలతో ఉత్తమంగా ఉండాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విధ్యార్థులు ప్రదర్శించిన గణపతి, గులాబి శరార, అమ్మనాన్న ప్రాముఖ్యత, హైదరాబాద్ రజాకార్ బానిసత్వం నుంచి విముక్తి నృత్యాలు ఆకర్షణీయంగా నిలిచాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విధ్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విధ్యార్థులున్నారు

## చలివేంద్రం ప్రారంభించిన మేముసైతం ఫౌండేషన్



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్ పట్టణంలో వేసవికాలం నేపథ్యంలో ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడాది కోతిరాంపూర్‌లో చలివేంద్రంను మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ప్రారంభించారు. ఎండాకాలంలో రోడ్డు మీద వెళ్లే బాటసారుల దాహాన్ని తీర్చే ఉద్దేశ్యంతో చలివేంద్రం ప్రారంభించారు. ప్రజలు ఎండల నేపథ్యంలో తప్పనిసరి అయితేనే బయటకు రావాలని, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రూప అనురోప్ తదితరులున్నారు.

## ప్రోత్సాహక బహుమతులకై ఐఎన్‌టియుసి విన్నపం

**ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ :** బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించిన సింగరేణి ఓసీపి.3 ప్రాజెక్టు ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందించి ప్రోత్సహించాలని కోరుతూ, మంగళవారం ఐఎన్టియూసి నాయకులు ప్రాజెక్టు మేనేజర్ డి.రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఉదయం ప్రాజెక్టు ఆవరణలో ప్రాజెక్టు ఆవరణలో మేనేజర్‌ను కలిసిన ఐఎన్టియూసి యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కె.సత్యనారాయణ రెడ్డి నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, ఇతర నాయకులు, స్థానిక ఉద్యోగులు వినతి పత్రం అందించారు. ప్రాజెక్టులో కోల్ హాండ్లిగ్ ప్లాంటు లో విధులు నిర్వహిస్తూ, ఉత్పత్తి సాధనలో భాగస్వాములైన అన్ని తరగతుల ఉద్యోగులకు వెండి నాణాలు, స్వీట్ బాక్స్‌లు పంపినీచేసి ప్రోత్స హించాలని వారు ఆ వినతి పత్రంలో యాజమాన్యాన్ని కోరారు.

## అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** అమ్మాయిలు తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం పొంది ఉండాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ పవన్ కుమార్ లు అన్నారు. ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే మాస్టర్ బుర్ర ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సుల్తానాబాద్ సెయింట్ మెరీస్ హై స్కూల్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు రకాల బెల్ట్స్ సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ సుబ్బాడ్డి, ఎస్ ఐ శ్రవన్ కుమార్, కరాటే చీఫ్ ఎక్సమినర్ వసంత్ కుమార్ ల తోపాటు సెయింట్ మెరీస్ ప్రిన్సిపాల్ తుమ్మ జోసెఫ్ అశోక్,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గోని కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు, ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా వుంటారన్నారు.ముఖ్యంగా అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందని సూచించారు.కరాటే ను ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులనుఅభినందించారు.పిల్లలకి కరాటే శిక్షణ ఇప్పిస్తున్న సెయింట్ మెరీస్ స్కూల్ యాజమాన్యన్ని అభినందించారు. అలాగే అన్ని ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు ఉచిత కరాటే శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారూ.ఎస్ఐ మాట్లాడుతు పిల్లలు మొబైల్ కి దూరంగా వుండాలని, సోషిల్ మీడియా కి అడిక్ట్ కావద్దని సూచించారు.

## కొడుక్కి విషంపెట్టి తల్లి ఆత్మహత్య

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** అత్తారింటి వేధింపులు తాళలేక ఓ మహిళ తన కుమారునికి క్రిమి సంహారక మాత్రలు ఇచ్చి తాను మింగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని విజయనగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. కరీంనగర్ రూరల్ సిఐ ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మకల్‌కు చెందిన శ్రీజ(32)ను వరంగల్‌కు చెందిన మొగ్దుంపూర్ నరేష్‌కు ఇచ్చి మూడు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. పెళ్లి సమయంలో కట్నంగా మూడు లక్షల నగదు, సామాగ్రి అప్పగించారు. శ్రీజకు కుమారుడు జన్మించిన అనంతరం అదనపు కట్నం కోసం అత్తారింటికి వేధింపులు ఎక్కువయ్యాయి. మార్చి 29న అదనపు కట్నం కావాలని భర్త నరేష్, అత్త సుజాత, మామ కేశవాచారిలు శ్రీజను వేదింపులకు గురిచేయగా బొమ్మకల్‌లోని తండ్రి ఇంటికి తన సంవత్సరం కొడుకుతో చేరుకుంది. జీవితంపై విరక్తి చెందిన శ్రీజ తన కొడుకు రేయన్స్(11 నెలలు) విషమాత్రలు తాగించి తాను విషమాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. వాంతులు చేసుకుంటున్న శ్రీజను కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా కుమారుడు రేయాన్స్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చికిత్స పొందుతూ శ్రీజ మృతి చెందింది. తన కుమార్తె మరణం జీర్ణించుకోలేక తల్లి జయప్రద విషమాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. శ్రీజ తండ్రి వెంకటేశ్వరచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఆధార్ అప్‌డేట్, పెండింగ్ క్లైమ్‌లు వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో ఆధార్ అప్‌డేట్, పెండింగ్ క్లైమ్‌లను వెంటనే పరిష్కారం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి ఆర్.కోటం రాజు లేబర్ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం ముకుందలాల్ మిశ్రా భవన్‌లో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు కదిరె రమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజ్ హాజరై మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో 18930 భవన నిర్మాణ కార్మికుల లేబర్ కార్డులు ఇప్పటివరకు రెన్యువల్ చేయలేదని, 2698 పెండింగ్ క్లైమ్‌లు వివిధ రకాల కారణాలు చూపుతూ పరిష్కారం చేయడం లేదన్నారు. ఆధార్ అప్‌డేట్ చేయడానికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, డిప్యూటీ లేబర్ కమిషన్ స్థాయి అధికారులు లంచాల కోసం పెండింగ్‌లో పెట్టడం జరుగుతోందన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల ఆందోళనలు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా కోశాధికారి వట్టి జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు జంబుకం వెంకన్న, గెర రాజకుమారి, జిల్లా కమిటీ సభ్యులు అనుముల మల్లారెడ్డి, పాతూరి లింగారెడ్డి, రావుల ఎల్లయ్య, రేణిగుంట సారయ్య, ఇమ్మడి చక్రపాణి, ఇజ్జగిరి సుధాకర్, బోయిని సంపత్, శనిగరం రాజు, సురేష్ తదితరులున్నారు.

## రాజ్యాంగ రక్షణయాత్ర కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ జైపూర్ :** జైపూర్ మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం జై భీమ్ సైనిక్ దళ్ (జెబిఎస్‌డి) జైపూర్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్ సమక్షంలో మంగళవారం ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్,రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు శీలం వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గజ్జెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ రానున్న దేశవ్యాప్త ఎన్నికలలో బిజెపి పార్టీ 400 ఎంపి సీట్లు గెలుచుకున్నట్లయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని, బిజెపి పార్టీకి కాకుండా ఇతర పార్టీలకు ఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి రాజ్యాంగ రక్షణ యాత్ర ఏప్రిల్ రెండో తేదీన అలంపూర్ నుంచి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 8వ తారీకు హైదరాబాదులో బహిరంగ సభ ఉంటుందని, ఈ యాత్ర ఏప్రిల్ 5వ తేదీన మంచిర్యాల జిల్లాకు చేరుకుంటుందని కావున దళిత, గిరిజనులు,మైనారిటీలు, బహుజన ప్రజలు, మేధావులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గరిసే రామస్వామి, జై భీమ్ సైనిక్ దళ్ (జెబిఎస్‌డి)జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం వెంకటేష్, జైపూర్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అర్ధమండల దీక్షలు ప్రారంభం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో 150 మంది హనుమాన్ భక్తులు అర్ధమండల దీక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగ ఆలయంలో ఉదయం 5 గంటల నుండి అర్చకులు ఒజ్జల శిరీష్ శర్మ, శేఖరశర్మ, శ్రీనివాసశర్మ, మహేష్ శర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహపూజ, ఆంజనేయస్వామికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామపూజ, అనంతరం దీక్షాపరులకు మాలధారణ కార్యక్రమాన్ని అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం దీక్షా కాలంలో స్వాములు పాటించవల్సిన నియమ సంబంధనలను భక్తులకు సూచించారు. ఈ అర్ధ మండల దీక్ష ఏప్రిల్ 23తో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిన్నా వివేక్, రూప్నర్ రమేష్, ఎకిరాల శ్రీనివాస్, క్రుపాల్, మధు, సుధాకర్, నారాయణ మూర్తి, భక్తులు పాల్గొన్నారు.

## పఠనంతో సృజనాత్మకశక్తి పెంపు

**ప్రజాపక్షం/తిర్యాణి :** పఠనంతో విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెరుగుతుందని సిఆర్‌పి రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం తిర్యాని మండలంలోని దుగ్గాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలల పఠన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్‌పి రాజేశ్ మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్‌కు పుస్తకాల పఠనం అవసరమని, అలాగే పిల్లలు పుస్తక పఠనం చేయడం వలన వారిలో చదివే అలవాటు, ఆలోచనలు, ఊహాశక్తి, సృజనాత్మక వంటివి పెరుగుతాయన్నారు. పిల్లలకు గొండి, కొలామి భాషలో కథలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో రూమ్ టూ రీడ్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మబలిదాన్ దినోత్సవం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో సహా రాచర్ల బొప్పాపూర్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి 314వ వేడుకలు గౌడ సంఘం అద్వర్యంలో జరిపారు.మంగళవారం రోజున ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ యుద్ధంలో శత్రువులకు చిక్కకుండా తుదిశ్వాస విడవకుండా అంతిమదశలో స్వయంగా బాకును పైకి విసిరేసి గుండెలో బాకు దిగేవరకు చాతిని అడ్డంపెట్టి ఆత్మబలిదానం చేసిన ఘనత సర్వాయిపాపన్నదేనని ఎల్లారెడ్డిపేట మండల గౌడకుల సంఘ గౌరవద్యక్షులు ముష్కం దత్త్రాద్రిగౌడ్ కొనియాడారు. అప్పటినుండి ఆయన వర్ధంతిని ఆత్మబలిదాన్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.చత్రపతిశివాజి,తారాబాయి మాలిక్,అంబార్,ప్రతాపరామరాయ,మహముద్‌గౌస్,వీరంతా 16వ శతాబ్దం నుండి 1700 సంవత్సరం వరకు సమకాలికులుగా నిలిచారు.అయిన దేశంలో సరియగు విదంగా గౌరవం దక్కలేదని ప్రభుత్వమే అధికారిక లాంచనాలతో ప్రభుత్వం జరుపాలని డిమాండ్ చేశారు.జాతీయ విప్లవవీరుడుగా బహుజనులు ఆయన చరిత్రను తెలిపేవిధంగా చేయాలని కోరారు.కార్యక్రమంలో జాతీయకమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉండగా గౌడసంఘం సోదరులు పాల్గొన్నారు.

## వివేకానందలో ముగిసిన మేనేజ్‌మెంట్ విధ్యార్థుల సదస్సు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్‌లోని వివేకానంద డిగ్రీ, పిజి కళాశాల బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆద్వర్యంలో సూరి జనరిస్ 2024 పేరిట బిబిఏ, ఎంబిఏ విధ్యార్థులకు ఒకరోజు సదస్సును ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య అతిధిగా శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య మల్లేష్ సంకశాల మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విధ్యార్థులకు కావాల్సిన విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు దోహదపడతాయని సూచించారు. శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల విభాగాధిపతి ఎన్‌వి శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్, విధ్యార్థులు ఎల్లప్పుడూ కొత్త విషయాలను పరిశోధించి క్షుణ్ణంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

# మత్స్యకార సంఘ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ప్రజాపక్షం/మంథని ; ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఎన్ని కల్లో జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కొలిపాక నర్సయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు సార య్యలను ముదిరాజ్ మహాసభ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు వీరబో యిన రాజేందర్, నాయకులు సాధుల కృష్ణ, సాధుల సదానందం, సాదుల మల్లేష్, శివ తదిత రులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ అప్పగించిన పోలీసులు

ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ : స్థానికుడు బండి విజయ చందర్ అనే యువకునికి, గోదావరి ఖని రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రవీందర్ సోమవారం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగిం చారు. ఇటీవలే పోతన కాలనీ నుండి 8వ కాలనీకి వస్తుండగా మార్గమధ్యంలో మొబైల్ ఫోన్ పోయిందని బాధితుడు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ పోగొట్టుకున్న 21.000 రూపాయల విలువైన మొబైల్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడిని స్టేషన్ కు పిలి పించి అప్పగించారు. ఇక బాధితుడు తన మొబైల్ ఫోన్ తనకు అప్పగించినందుకు పట్టణ పోలీసు లకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ.. ఎవరైనా తమ మొబైల్ ఫోన్ సెల్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, తద్వారా ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశం ప్రజలు అందరు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.

## తనిఖీల్లో 7.31 లక్షలు స్వాధీనం

ప్రజాపక్షం/జైనూర్ : వాహనాల తనిఖీల్లో 7లక్షల 31 వేలు పట్టుకున్నట్లు జైనూర్ సిఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో మంగళవారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని ఉషేగావ్ సమీపంలో సిర్పూర్(యు ఎస్ఐ తీగల మాధవ్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉట్నూర్ నుండి జైనూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సుల్లో తనిఖీ చేయగా అందులో గరికముక్కు విజయ కుమారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 7,31,350లను తీసుకుని వెళ్తుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నగదును జప్తు చేసి జైనూర్ ఫ్లయింగ్ స్క్వాడ్కి అప్పగించినట్టు వెల్లడించారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి : మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు అని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైన పుడు భయపడొద్దని నేరుగా సంప్రదించలేని వారు 87126 70564, లేదా దయల్ 100కు సమాచారం. అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# దీక్షల పేరుతో బండి సంజయ్ రాజకీయ డ్రామాలు



ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ పార్ల మెంటుకు ఎన్నికైన నేతల చరిత్రలో అత్యంత పనికిమాలిన ఎంపి ఎవరైనా ఉన్నారంటే అది బండి సంజయ్ మాత్రమే నని బిఆర్ఎస్ నేత, సివిల్‌సప్లైస్ కార్పోరే షన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ విమ ర్శించారు. కరీంనగర్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లుగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ రైతుల తరపున పోరాటం చేయని బండి సంజయ్ దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపారన్నారు. ఎన్నికలు రాగానే దీక్షలు, మూర్చలు, సొమ్మసిల్లి పడిపోవడాలు, మత విద్వేషాలతో రెచ్చగొట్టడం బండి సంజయ్‌కు వెన్నతో పెట్టిన విద్యలాంటిదేనని దుయ్యబట్టారు. రైతులకు గద పదేళ్లుగా బిజెపి చేసిందేమీ లేదన్నారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ముంచాలనే ప్రయత్నం చేసిందని, నేటికీ ఉత్తర భారతదేశంలో రైతులు ఆందోళనకు దిగు తున్నారన్నారు. దీక్షలు చేస్తున్న రైతులను తొక్కి చంపిన చరిత్ర బిజెపిదన్నారు. రైతులను తొక్కి చంపిన మంత్రికి తిరిగి పార్టీ టికెట్ కేటాయించిందన్నారు. బండి సంజయ్ ఎన్ని దొంగదీక్షలు చేసినా కరీంనగర్‌లో బిజె పికి డిపాజిట్ గల్లంతు అవడం ఖాయమన్నారు. అస మర్థ నాయకుడిగా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కరీం నగర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లోనే తేటతెల్లమయ్యింద న్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు వేరు కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే తెలంగాణలో బిజెపి నాయకులు వ్యవహరిస్తున్నార న్నారు. బిఆర్ఎస్‌కు పడే ఓట్లను చీల్చడం కోసమే ఈ రెండు పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రైతుల పక్షాన బండి సంజయ్‌కి దీక్ష చేసే నైతిక అర్హత లేద న్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృ ద్ధిపై ఏ నాడూ దృష్టి పెట్టలేదని, పార్లమెంటు సమావే శాల్లో నిధుల గురించి మాట్లాడలేదన్నారు. మేధావి బిఆ ర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్‌ని గెలిపిస్తే కరీంన గర్ పార్లమెంటు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్, తుల భాస్కర్ రావు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : పండిన అన్ని పంటలకు ప్రతి క్వింటా లకు రూ.500 బోనస్ చెల్లించి కొను గోలు చేయడంతో పాటు సంక్షోభంలో చిక్కుకున్న రైతాంగానికి ఉపశమన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి రామకృష్ణా రావు మాట్లాడుతూ జిల్లా అంతటా రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోందన్నారు. సాగునీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పంటలను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేసి ఎన్ని బోర్లు వేసినా ప్రయో జనం లేదన్నారు. చెరువులను నింపకపోవడంతో భూగ ర్భజలాలు అడుగంటిపోయాయని, పొట్టకొచ్చిన పొలాలు పశువులకు మేతగా మారుతున్నాయన్నారు. కండ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని వాపోయారు. వేళాపాళాలేని కరెంటు కోతలు సైతం రైతులను ఆగం చేస్తున్నాయని, మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. అర్ధరాత్రి ఇచ్చే కరెంటుతో మోటార్లు పెట్టడానికి పోయి రైతులు విద్యుత్‌షాకులతో చనిపోతున్నారని, మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లుగా అకాల వర్షాలు రాళ్లవా నలతో పంటలు దెబ్బతినే రైతును మరింత కుంగదీసా యన్నారు. ప్రభుత్వం సాగునీళ్లు అందిస్తుందని నమ్మి వేలాది రూపాయల పెట్టుబడి పెట్టిన రైతుల పంటలు ఎండిపోవడంతో గుండెపగిలి రోధిస్తున్నారని పేర్కొ న్నారు. భరోసా ఇచ్చేవాళ్లు లేక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 200పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. దుక్కులు దున్నే సమయంలో అందాల్సిన పెట్టుబడి సాయం రైతుబంధు పంట కోత కొచ్చే దశ దాకా పూర్తి కాలేదన్నారు. ఎరువులు, విత్తనాలు కోసం అన్నదాతలు మిత్తీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ డంతో అదనపు భారం పడిందన్నారు. ఈ ఏడాది మంచి వర్షాలే కురియగా ప్రాజెక్టుల్లోనూ నీటి నిల్వలున్నా యని, కేవలం నీటి నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే రైతులకు సాగునీరు అందలేదన్నారు. ఇది వచ్చిన కరువు కాదు అని, తెచ్చిన కరువు అని పేర్కొన్నారు. నీళ్ల లేక ఎండిన పంటలతో పాటు అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం అందించి రైతుకు భరోసాగా నిలవాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో పూర్తి చేస్తామన్న హామీని నిలబెట్టుకోవా లని, ప్రాజెక్టుల్లో ఉన్న సాగునీటిని తక్షణమే విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, సివిల్‌సప్లై కార్పోరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, మైనార్టీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ అక్బర్ హుస్సేన్, బిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ దావ మధుసూధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, నగర యూత్ అధ్యక్షుడు కుల్దీప్ వర్మ, మైనార్టీ నగర అధ్యక్షుడు షౌకత్ మీర్, బిఆర్ఎస్ నాయకులు వొడ్నాల రాజు, గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, సుకూర్ తదితరులున్నారు.

# ఏరియా ఉద్యోగులకు జిఎం అభినందనలు

ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ : 202324 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా 102% జరిగిందని సింగరేణి రామగుండం 2వ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి యాజ మాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ తొలగింపు, బొగ్గు రవాణా లక్ష్యాలను, అధిగమించిన లక్ష్యాలను ఆయన వివరించారు. గడిచిన ఆర్థిక సంవ త్సరంలో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం 96,50,000 టన్ను లకు గాను, 98,50,043 టన్నులతో (102%) బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, ఓవర్ బర్డన్ వెలికితీత 6,89,90,000 క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 4,87,15,774 క్యూబిక్ మీటర్ల వెలికితీయడం తీయడం జరిగిందని పేర్కొన్నారు. ఏరియా రైలు, రోడ్ మార్గం, ల ద్వారా 92,07,281 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఉపరితల గను లకు ధీటుగా వకీల్ పల్లి భూగర్భ గని కూడా 100% బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులకు ఆయన ప్రకటనలో ప్రత్యేక అభినందనలు తెలిపారు. సింగరేణి కంపెనీలోనే 3వ అత్యాధిక ఉత్పత్తిని అందిస్తూ కంపెనీ పురోగభివృద్ధికి కారణమౌతున్న ఏరియా ఉద్యో గులకు, కార్మిక నాయకులకు, సంబంధిత అధికారు లకు, సూపర్వైజర్లకు, ఆయన అభినందనలు తెలిపారు.

# ఎంఎల్ఏను కలిసిన న్యాయవాదులు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కావడంతో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వ ర్యంలో పలువురు న్యాయవాదులు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరాములు సుల్తా నాబాద్ కోర్టు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన యువ న్యాయవాది



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది ఆవుల శివకృష్ణ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్య క్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ కు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్ రావు, న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

# ఎంఎల్ఏను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు



ప్రజాపక్షం /రామగిరి : రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ నీకాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు రామ గిరి లావణ్య శాలువాతో మంగళవారం సత్కరించారు. మహిళ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇటీవల నూతనంగా నియమక మైన రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామ గిరి లావణ్య రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ లావణ్య జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గా ఎన్నికవ్వడం పట్ల అభినందిం చారు.

# ఈనెల 5న ఉగాది పురస్కారం అందుకోనున్న కొండ్ర వెంకన్న



ప్రజాపక్షం /రామగిరి : ప్రముఖ ఒగ్గు కళాకారుడు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత కొండ్ర వెంకన్నకు ఈనెల 5 నా ఉగాది పురస్కారం అందుకోనున్నాడు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండ్ర వెంకన్నకు అరుదైన గౌరవం దక్కింది ఆయన 101 దీపాల సత్యాన్న భువన ప్రదర్శన ఇచ్చి తన ప్రతిభను కనబరిచారు. అలాగే తానా అమెరికాలో నిర్వ హించిన ప్రదర్శన సైతం వెళ్ళాడు.పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో బిట్ డ్యాన్స్ అకాడమీ పులిపాక దేవా ఆధ్వర్యంలో నిర్వహించే ఉగాది పురస్కారాలు అందుకోనున్నాడు. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలి



**ప్రజాపక్షం/రామగిరి :** భూసార పరీక్షలకు అనుగుణంగా రైతులు ఎరువులు వాడాలని శాస్త్రవేత్తలు రైతు నేస్తం లో వివరించారు. గుండారం రైతు వేదిక లో లోశాస్త్రవేత్తల బృందం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్యక్రమం చేపడుతుంది అందులో భాగంగా మంగళవారం గుండారం రైతు వేదిక పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన రైతులు డీలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు లతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .గుండారం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రైతులకు.1. సమగ్ర వ్యవసాయం శిక్షణ కార్యక్రమం 2. వేసవికాలం లో దోసకాయ పంట సాగు వివరాలు 3. ముఖ్యమైన శాస్త్రవేత్తల బృందంతో చర్చ గోష్ఠిరైతులు తమ పంట పొలాల్లో అధికమవుతాదిలో ఎరువులు వాడకం తగ్గించి భూసార పరీక్షకు అనుగుణంగా సూచించిన మోతాదులో ఎరువులు వాడకంను పాటిస్తే పంటకు పెట్టే ఖర్చు తగ్గుతుందని రైతులు ఈ విధంగా ఆలోచించాలని కోరారు ,నేలలో కార్బన్ శాతం ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుందని దీనికి కారణం రైతులు పాటిస్తున్న పంట వ్యర్థాలు కాల్చివేత అని ఈ పనిని సాధ్యమైనంత వరకు రైతులు తగ్గించుకొని పంటవేర్థాలను భూమిలో కలియదన్నేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా జనము జీలుగా లాంటి పచ్చి రొట్టె ఏవులకు సంబంధించిన పంటలను వేసుకుంటూ వాటిని కూడా భూమిలో కలియ దున్నితే కర్బన శాతం పెరిగి నేల యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.నేల యొక్క పరిరక్షణ మానవుల ఆరోగ్యం మీద ఏ విధంగా ప్రభావితం చేస్తుందో రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ బండి ప్రమోద్ కుమార్ , రామగిరి వ్యవసాయ అధికారి భూక్య మోహన్ ,మంథని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు.సుధీర్, మురళి,మధుకర్ముత్తారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులుహారిక,శ్రీలేఖ.సాగర్రామగిరి మండల వ్యవసాయ విస్తరణ అధికారులునవీన్, అరవింద్, మౌనికకమాన్పూర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, సురేష్, ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్లను పలకరించిన చలిమెడ లక్ష్మినరసింహారావు

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చలిమెడ లక్ష్మి నరసింహ రావు, ఓటర్లతో కరచలనం చేసి ఆత్మీయంగా పలకరించారు. పార్లమెంట్‌లో మన సమస్యలపై గళం విప్పే మేధావి విద్యావంతుడైన బోయినిపల్లి వినోద్ కుమార్‌ను కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

## పొలాసలో శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు, బోనాల జాతర మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డా. భోగ శ్రావణీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జీ రాజశేఖర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కూర్మా రమేష్, రూరల్ మండల కోశాధికారి నాగరాజు, గ్రామ బూత్ అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 33కెవి ఫీడర్ పై ఇనుప తీగ వేసిన ఆకతాయిలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణానికి వచ్చే 33కెవి ఎల్లపెల్లి ఫీడర్ పై గుర్తుతెలియని వ్యక్తులు ఇనుప తీగనువేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించారు. విద్యుత్ శాఖ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం శ్రమిస్తుంటే కొంత మంది ఆకతాయిలు కావాలని, విద్యుత్ శాఖకు చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఇనుప తీగ వేయడం వలన పట్టణంలోని నిర్మల్ టౌన్ సబ్ స్టేషన్, విశ్వనాథ్ పెట్ సబ్ట్సేషన్ లకు సుమారు 15 నిమిషాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించిన ఉద్యోగులకు బహుమతుల పంపిణీ



**ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ :** 202324 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించిన సింగరేణి ఓసీపీ.1 ఉద్యోగులను సోమవారం రామగుండం మూడవ డివిజన్ జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు అభినందించారు. ఉదయం ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ, మేనేజర్ ఉదయ్ హరిజన్, ల ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన భాగస్వాములైన ఉద్యోగులకు బహుమతులతో పాటు స్వీట్ ప్యాకెట్ల ను అందజేస్తూ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరానికి ప్రాజెక్టుకు నిర్దేశించిన 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను, 123 శాతం తో అధిగమించి 37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం అభినందనీయమని ప్రశంసించారు. ఇక ఉత్పత్తి సాధనలో ప్రత్యక్షంగా, పరోక్షకంగా భాగస్వాములైన ఉద్యోగులకు, కార్మిక నాయకులకు, సంబంధిత అధికారులకు, సూపర్వైజర్లకు అభినందనలు తెలిపారు. ఇక ఇలాగే మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ.. నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో, సమిష్టి కృషితో సాధించుకోవాలని కోరారు. వేసవి కాలములో పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా, సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగులందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తుందనీ అన్నారు. ఇక ఇందులో భాగంగా జిఎం సుధాకర్ రావు పలువురు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎం.ఆర్.సి రెడ్డి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి డివిజన్ ఉపాధ్యక్షులు కె.రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, సేఫ్టీ అధికారి కోటయ్య, నాయకులు డి.టి రావు, గునుగంటి వెంకటస్వామి, లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓ.సి.పి-2 ఉద్యోగులను అభినందించిన ఆర్.జి-3 ఏరియా జి.ఎం సుధాకరరావు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం ఆర్జీ3 ఓసిపి2 202324 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు గాను ఓసిపి2 ఉద్యోగులకు ఆర్.జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావుఅభినందనలు తెలియజేశారు.మంగళవారం రామగుండం ఆర్ జి3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.జీ3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు పాల్గొని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వాములై అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 202324 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు గాను అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో, సమిష్టి కృషితో సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ జీ.శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎం.నాగరాజు, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రటరీలుమనోహర్,వెంకటస్వామి తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి దీక్ష

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** మండలంలోని చింతగూడ ఆంజనేయ స్వామి మాలధారణ భక్తులు భక్తిశ్రద్ధలతో 21 రోజులపాటు ప్రత్యేక పూజలు చేయాలని హనుమాన్ దీక్ష మాలధారణ గురుస్వామి సత్యనారాయణ అన్నారు. మంగళవారం సిర్పూర్ (టి) మండలంలోని టోంకిని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో హనుమాన్ స్వాముల మాల ధారణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. చింతగూడ గ్రామానికి చెందిన 52 మందికిపైగా భక్తులు హాజరై మాలధారణ చేశారు. 21 రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఈనెల 23న హనుమాన్ జయంతి రోజున మాల విరమణ చేయాలన్నట్లు రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోంకిని సిద్ధ హనుమాన్ ఆలయ పూజారి మోహన్, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## బిఎస్‌పి మండల అధ్యక్షులుగా కుమ్మరి దేవదాసు

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో బిఎస్పీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ గసికంటి అరుణ్ అధ్యక్షతన నిర్వహించగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వర్ధవెల్లి స్వామి గౌడ్, ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా కోనరావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోనరావుపేట మండల అధ్యక్షులుగా కుమ్మరి దేవదాసు, ఉపాధ్యాక్షులుగా దండెం ప్రమోద్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము ప్రశాంత్, కోశాధికారిగా బడుగు జోసెఫ్, కార్యదర్శిగా మ్యాకల ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా మ్యాకల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ బిఎస్పీతోనే బహుజన రాజ్యం వస్తుందని, రానున్న పార్లమెంట్‌లో ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు చంద్రు నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం. జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దవళతాబాద్ వాసుదేవ శర్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగు శ్రవణ్ కుమార్ శర్మ, రాష్ట్ర కన్వీనర్ హరి కీర్తి అమరేశ్వర శర్మ, యాదాద్రి జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు ఓరుగంటి మాధవాచార్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో మారుతీ రావు, మరియు 200 మంది అర్చకులు పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు మరింగంటి కొండమాచార్యులు అధ్యక్షులు సంతోష్ శాస్త్ర ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కోశాధికారి కందాలై వెంకటరమణాచార్యులు, ప్రచార కార్యదర్శి గొంగళ్ళ రవికుమార్ శర్మ, మధు, శ్రవణ్ శర్మ పాల్గొన్నారు.

## రైతులపై మొసలికన్నీరు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** కేసీఆర్ పొలంబాట పట్టి వందెలుకలు తిన్నపిల్లి తీర్థయాత్రలకు తిరిగినట్లుందని ఫోన్‌ట్యాపింగ్,కాళేశ్వరం,ఫోన్‌ట్యాపింగ్ నాణ్యతలేని నిర్మాలను నిర్మించారని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకపోతే బీఆర్ఎస్ పార్టీని ప్రజలముందు వైఫల్యం చెందుతారని బ్లాక్ కాంగ్రెస్ దొమ్మటనర్సయ్య,సద్దిలక్ష్మారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ ను విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పరాభావం తప్పదని అన్నారు.వడగండ్లవానలకు రైతులకు ఏనాడైనా పైసఇవ్వలేదని ఓటుబ్యాంకు కోసం వెంపర్లాడుతున్నారని అన్నారు.రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారిని, ఏమొహం పెట్టుకుని నష్టపరిహారం ఇవ్వాలని అడుగుతారని ఎద్దేవాచేశారు.మీ పదేళ్ళ అక్రమాలను ప్రజలముందు ఒప్పుకుతీరాలని డిమాండ్ చేశారు.పందిర్ల లింగంగౌడ్,బానోతురాజునాయక్,బండారిబాల్‌రెడ్డి,గంట బుచ్చాగౌడ్ తదీతరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల వేతనాలు, పని దినాలు పెంచాలి

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని పుష్పూరు గ్రామంలోని వ్యవసాయ కార్మిక శాఖ సంగమ్ అధ్యక్షులు ముత్తన్న ఉపాధి హామీ పనుల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం కూలీలకు ఏమాత్రం సరిపోదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 300 రూపాయలు సరిపోదని 600 రూపాయలు పెంచాలని పని దినాలు 200 రోజులు కల్పించాలని గడ్డపార, తట్టా,పారా కొనుగోలు చేసి ఇవ్వాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని నేటికి టెక్నికల్ అసిస్టెంట్లకు వేతనాలు చెల్లించడం లేదని అలాగే సరైన సమయంలో ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు ప్రసాద్,తిమ్మాపూరం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గీతాభవన్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పదివేల సైన్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోటకు రాజు అయిన మొదటి చక్రవర్తి అని కొనియాడారు. ఆయన చేసిన సంస్కరణలు బహుజనుల కోసం ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. సర్వాయిపేటలో ఉన్న అతని స్థావరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పొన్నం శ్రీనివాస్, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి హరికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు అంతటి అన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర ముత్తయ్య, నాయకులు దూలం అంజన్న, కౌన్సిలర్ పెరుమాండ్ల గంగయ్య, మాజీ సర్పంచులు బొమ్మ ఈశ్వర్, మునిగాల సుధాకర్, పురుషోత్తం, సుగుణాకర్, మహేందర్, నాగుల వంశీ తదితరులున్నారు.




**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మూడు వందల సంవత్సరాల క్రితమే సాయుధ పోరాటం చేసి మొగలుల సామ్రాజ్యాన్ని జయించి హైదరాబాద్ కోటను ఏలిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న మద్యం బెల్ట్‌షాపులను పూర్తిస్థాయిలో నిషేధించాలని కోరారు. గీత కార్మిక సంఘం అధ్యక్షుడు దొమ్మాటి రాజమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య, జిల్లా కార్యదర్శి గట్టు మధు, మ్యాడగోని శ్రీనివాస్, పున్నం కొండాల్ , తోడేటి శ్రీనివాస్, పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉయ్యాల రాజ్ గౌడ్, మ్యాడగోని శ్రీనివాస్, గట్టు స్వామి తదితరులున్నారు.



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి :** రెబ్బెన మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం సుదర్శన్ గౌడ్‌తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మోడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ 11వ శతాబ్దం నాటి బాహుబలి, విప్లవ యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని కొనియాడారు. 400ఏళ్లు దాటిన ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని, పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన గౌడ సొసైటీ అధ్యక్షుడు తాళ్లపల్లి కిష్టగౌడ్, గౌడ్ కుల సభ్యులు మడ్డి శ్రీనివాస్ గౌడ్, మోడెమ్ చిరంజీవి గౌడ్, అన్నపూర్ణ మురళి గౌడ్, పందిర్ల స్వామి గౌడ్, మోడెమ్ సర్వేశ్వర్ గౌడ్, రాజా గౌడ్, రామన్న, ఉమేష్ గౌడ్, తిరుపతి గౌడ్, భాస్కర్ గౌడ్, సాయికిరణ్ గౌడ్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/శంకరపట్నం :** పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను శంకరపట్నం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ హాజరై మాట్లాడారు. పోరాట పటిమ కలిగి వీరోచితంగా పోరాటం కొనసాగించిన సర్దార్ సర్వాయిపాపన్నను ప్రతి యువకుడు స్ఫూర్తిగా తీసుకుకోవాలన్నారు. బహుజనుల కోసం సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు.



**ప్రజాపక్షం /రామగిరి :** బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను రామగిరి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కల్వచెర్ల ఎల్లమ్మ తల్లి గుడి వద్ద గ్రామ గౌడ్ సంఘం సభ్యులతో కలసి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్, ఆశయాలను తరించుకుంటూ ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న లాగా కావాలని అన్నారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తి ఢిల్లీ సుల్తాన్ లను తరిమి కొట్టిన ధైర్యశాలి మొగలాయీ పరిపాలన కు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం పీడిత బహుజన వర్గాల పోరాట గౌడ్ కులం లో పుట్టి 12 మంది తో మొదలై 12 వేల మంది సైన్యం తో గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసి మొదటి బహుజన యోధుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి మల్లయ్య గౌడ్, మల్యాల మోహన్ గౌడ్ ,మాజీఎంపీటీసీ కొల్లిపాక సత్తయ్యగౌడ్ , కేక్కర్ల స్వరూప గౌడ్, నెరేళ్ల రవిగౌడ్, అనిల్ గౌడ్ , రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లి గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో గొల్లపల్లి సొసైటీ గీతా కార్మికులందరూ సర్దార్ సర్వాయి పాపన్న 314 వర్ధంతి సందర్భంగా ఘనంగా వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించడం జరిగింది.గొల్లపల్లి గీత సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొల్లపల్లి మాజీ ఎంపిటిసి మోలుగురి అంజయ్య గౌడ్, సంఘం సభ్యులు మోలుగురు శ్రీనివాస్ గౌడ్ , మొలుగురు ఎల్లయ్య , వడ్లకొండ రాములు , మోలుగురి సత్తయ్య , మోలుగురు శ్రీనివాసు , గుర్రం రమేష్ , గుర్రం మల్లేశం, పొన్నం అంజయ్య , ఇల్లందుల సంపత్ , కోడూరు సంపత్ , మోలుగురి సాయిదీప్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.



**ప్రజాపక్షం/కడెం :** రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు,జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడు,దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మండల గౌడ సంఘం నాయకులన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని పాపన్నగౌడ్ విగ్రహం వద్ద గౌడ్ సంఘం నాయకులు పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగలులు,రజాకారుల అదిపత్యాన్ని ఎదిరించి బహుజనుల రాజ్యాధికారం కోసం పాణాన్ని సైతం లెక్కచేయకుండా బహుజనులందరినీ ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన యోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు.బహుజన వాదంతో కూడిన ఆయన ఆశలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు,కులస్తులు శేఖర్ గౌడ్,రాజేశ్వర్‌గౌడ్,రవీందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలోనీ అమరవీరుల చౌక్ (మున్సిపల్ కార్యాలయంముందు) పాపన్నగౌడ్ విగ్రహం వద్ద గౌడజన హక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా పాపన్న గౌడ్ చిత్ర పటానికి,విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి గటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ్ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ సాధారణ గౌడ్ నిరుపేద కుటుంబంలో పుట్టి కల్లుగీత వృత్తి నీ చేస్తూనే అప్పటి మొగులాయి పాలకుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి 21 కొట్టాలను నిర్మించి ఏడున్నర ఏళ్ళు గోల్కొండ చక్రవర్తిగా పరిపాలించిన బహుజన రాజు అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవ పతాకం పాపన్నగౌడ్ అన్నారు.ప్రజలకు మంచి పాలననను అందించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పాపన్న గౌడ్ పాపన్న గౌడ్ పోరాల స్ఫూర్తితో పొరాడి బహుజన రాజ్యాన్ని స్థాపించినప్పుడే పాపన్న గౌడ్‌కు అసలైన నివాళులు అర్పించినట్లు అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా నాయకులు కొండా బాలగౌడ్,తీగేల శ్రీనివాస్ గౌడ్,కొండా మురళిగౌడ్,లక్ష్మ ణ్ గౌడ్, కె.శ్రీనివాస్ గౌడ్, అంజగౌడ్,కె.రాజేశ్వర్ గౌడ్,పోతుగంటి రాజు గౌడ్లతో పాటు పలుగురు గౌడ్ కులస్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సిరిసిల్ల :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గోప రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, గౌడ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్ది పాటి సైన్యంతో, ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి పాలించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో గోప రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నాగుల సత్యానారాయణ గౌడ్, బుర్ర నారాయణ గౌడ్, పులి లక్ష్మీపతి గౌడ్, బోల్గం నాగరాజు గౌడ్, అమరేందర్ గౌడ్, గుగ్గిళ్ళ జగన్ గౌడ్, కొండ రమేష్ గౌడ్,బండి దేవదాసు గౌడ్, శ్రావణ్ గౌడ్, పాముల దేవయ్య గౌడ్, బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి అంజ గౌడ్, కందుకూరి రామ గౌడ్, గంట కార్తీక్ గౌడ్, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, బండారి శ్రీనివాస్ గౌడ్, బుర్ర రామచంద్రం గౌడ్, విక్కుర్తి పరశురాములు గౌడ్, పరకాల ప్రవీణ్ గౌడ్, నాయిని బాబు గౌడ్, బుర్ర నాగరాజు గౌడ్ వివిధ మండలాల గోప కమిటీ బాధ్యులు, గౌడ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలు బ్యాన్ చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలైన నారాయణ,శ్రీ చైతన్య కళాశాలల పిఆర్వోలు,ఏజెంట్లు పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థుల వద్దకు పరుగులు పెడుతూ మాయ మాటలు చెప్పి మభ్యపెడుతున్నారు.కార్పొరేట్ కళాశాలల అడ్మిషన్ల కోసం తాము చెప్పిందే నిజమని నమ్మాలని విషప్రచారం చేసుకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు,పదో తరగతి పరీక్ష ఫలితాలు రాక ముందే విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ కార్పొరేట్ కళాశాలలు గ్లోబల్ ప్రచారానికి తెరలేపుతున్నాయి.హైదరాబాద్,నిజామాబాద్, కరీంనగర్ పట్టణాలకు పంపించలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రుల వద్ద కార్పొరేట్ కళాశాలల ఏజెంట్లు వీఆర్వోలు తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య పేరుతో స్కాలర్షిప్ ను కట్ చేసుకుని విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పిస్తామంటూ తప్పుడు ప్రచారాలు చేసి నమ్మించి విద్యార్థుల నుంచి హాల్ టికెట్ అడుగుతూ,అడ్మిషన్ల కోసం కొంత డబ్బు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో కూడా ఇదే రకమైన తప్పుడు ప్రచారం చేసి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసిన సందర్భాలు కూడా లేకపోలేదు.ఫీజులు కట్టలేక కొందరు విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల నుండి ఇంటికి వచ్చిన సందర్భం ఇప్పటికి కూడా వారికి కళాశాలలు నుండి టెన్త్,ఇంటర్ మెమోలు ఇవ్వక వారిని అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భం లేకపోలేదు.నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య నారాయణ జునియర్ కళాశాలలు ఇప్పటి నుండే గ్లోబల్ ప్రచారం చేస్తూ అడ్మిషన్ల కోసం విద్యార్థుల ఇండ్ల వద్ద పడికాపులు కాస్తున్నారు.పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్లెక్సీలలో ఇటీవల వచ్చిన ఐఐటి,జేఈఈ మెయిన్ లో తమ విద్యార్థులు ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు ప్రచారం చేస్తున్నారు.కానీ ఆ కళాశాలలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులే లేకపోవడం కోసం మెరుపు.పుట్టగొడుగుల విద్యాసంస్థల గురించి విషపచారాన్ని నిర్వహిస్తూ,జిల్లాకు చెందిన విద్యాసంస్థలను నీరు గార్చే ప్రయత్నం చేస్తూ ఉన్నారు.ఇప్పటికే జిల్లాలో చిన్నా చితక ప్రైవేట్ కళాశాలలు మూత పడిపోగా కొన్ని మాత్రమే కొనసాగుతున్నాయి.

### కార్పొరేట్ కళాశాలల గ్లోబల్ ప్రచారంతో ప్రభుత్వ కళాశాలలు మాయం

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రోజుకో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు వెలువడటంతో ప్రభుత్వ,ప్రైవేట్ జునియర్ కళాశాలలు మూత పడిపోతున్నాయి.జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు సైతం బ్రాంచ్లు ప్రారంభిస్తూ,ర్యాంకులను మార్కులను ఇ జిల్లాలో సాధించినట్లు పెద్ద పెద్ద హోర్డింగులు,కరపత్రాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నాయి.రాష్ట్రంలోని ఏదో ఒక బ్రాంచ్ల వచ్చిన ర్యాంకులను ఎరగా చూపుతూ అడ్మిషన్ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు.గత కొన్ని రోజుల నుండి విద్యార్థి సంఘాలు కార్పొరేట్ కళాశాలకు వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం,పలు అనుమానాలకు కూడా తావుఇస్తుంది.కార్పొరేట్ కళాశాల నుంచి ఏమైనా ముడుపులు అందాయా చర్యలు ఎందుకు తీసుకుంటలేరు అనే అనుమానాలు కూడా లేకపోలేదు.ఇప్పటికైనా నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అనుమతి లేకుండా కార్పొరేట్ కళాశాలలో అడ్డగోలుగా అడ్మిషన్ల కొరకై ప్రచారాలు చేస్తున్న శ్రీ చైతన్య,నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వ్యక్తం అవుతున్నాయి.

### శ్రీ చైతన్య,నారాయణ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ఃఎఐఎస్ఎఫ్

నిర్మల్ జిల్లాలో అనుమతి లేకుండా శ్రీ చైతన్య,నారాయణ కళాశాలలు అడ్డగోలుగా విద్యార్థులను మోసం చేస్తూన్నాయని ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కైలాస్ అన్నారు.అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జునియర్ కళాశాలను కాపాడే విధంగా జిల్లా విద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే కార్పొరేట్ కళాశాలకు వ్యతిరేకంగా ఎఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఇంచార్జ్ ఇఒ

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం గ్రామ పంచాయతీ ఇంచార్జ్ ఈఓ అనూష పరిశీలించారు.పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు.నియమాలకనుగుణంగా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ముఖ్యంగా ఎండ తీవ్రత పెరగడంతో నీడ కొరకు టెంట్,తాగునీటి వసతి కల్పించాలన్నారు. కూలీల సంఖ్య పెంచే విధంగా పనుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కూలీ వేతనం 300ల రూపాయలకు పెరిగినట్లు ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపిఓ శిరీష,ఫీల్డ్ అసిస్టెంట్ సృజన తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎను కలిసిన కడెం మండల కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/కడెం :** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని కడెం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పలు ప్రజా సమస్యల గురించి వివరించారు.ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పై కృషి నా వంతుగా సమస్యలు పరిష్కారం చేస్తానని ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలి అని కాంగ్రెస్ శ్రేణులకి పిలుపునాచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ,కాంగ్రెస్ నాయకులు భూమన్న,భూషణం,పెద్ది శ్రీనివాస్,గోళ్ళ శ్రీనివాస్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కిరణ్ ఆశయ సాధనకై పోరాడుదాం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కామ్రేడ్ కిరణ్,ఆశయ సాధన కోసం పోరాడుదాం అని ఐ ఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న కార్మికులను కోరారు.ఏప్రిల్ 5వరకు కామ్రేడ్ కిరణ్ సంతాప సభలు నిర్వహించాలని ఐ ఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో గల భగత్ సింగ్ భవన్లోకామ్రేడ్ కిరణ్ సంతాప సభ ఆయన ఫోటోకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి,ఘటించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ,ఆయన ఐ ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు,తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కిరణ్ అన్న దోపిడీ,పీడనలు లేని నసమ సమాజం కావాలని కలలు కన్నాడని అన్నారు.నిత్యం ప్రజా సమస్యలపై, కార్మికుల సమస్యలపై, ముఖ్యంగా ఆటోరంగ కార్మికుల సమస్యలపై పోరాడే వారన్నారు.ఆటో రంగ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోలకు అడ్డాలు చూపించాలని తదితర సమస్యలపై పోరాడే వారన్నారు.కరోనా సమయంలో ఆటోలు నడవక ఫిట్నెస్ చేయించుకోకపోతే ఫిట్నెస్ డేట్ అయిపోయిన తర్వాత నుండి రోజుకు 50 రూపాయలు చొప్పున ఫైన్ కట్టి ఆటోలు ఫిట్నెస్ చేయించుకోవాలని ప్రభుత్వం చెప్పినప్పుడు,50 రూపాయల ఫైన్ కోసం వేలాది రూపాయలు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు.ఆటో ఖరీదు కంటే ఎక్కువ ఫైన్లు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడి ఆటో కార్మికులు దయనీయ పరిస్థితుల్లో దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు కామ్రేడ్ కిరణ్ అన్న ఆటో కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో సంఘాలను ఏకం చేసి 50 రూపాయల ఫైన్కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడి.విజయ సాధించి రాష్ట్రవ్యాప్త ఆటో కార్మిక కుటుంబాలకు అండగా నిలిచాడన్నారు. హైదరాబాదులో ఆటో కార్మికులకు ఇంటి స్థలాలకై పోరాడి విజయం సాధించి ఇంటి స్థలాలు ఇప్పించాడన్నారు.కామ్రేడ్ కిరణ్ అన్న మరణం విప్లవోద్యమానికి, కార్మిక ఉద్యమానికి తీరని లోటు అన్నారు.కామ్రేడ్ కిరణ్ అన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో గంగామణి,లక్ష్మి కమల,చిట్టి,వసంత ,కవిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఆరు గాలం కష్ట పడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని, కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి డిమాండ్ చేశారు. వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరాకు రైతులు రూ.లు 20వేల నుండి 30వేల రూ.ల వరకు పెట్టుబడి ఖర్చులు అయ్యాయని, ప్రభుత్వం ప్రకటించిన రూ.లు 10వేలు రైతులకు ఏ మాత్రం సరిపోవని అన్నారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు క్వింటాళుకు రూ.లు 500బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని కోరారు. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాళుకు 4నుండి 5కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారని, మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాజలింగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కే. సమ్మయ్య, పి. సదానందం, రవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లాభార్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా :** మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో ఇంటింటికి బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ తో పాటు మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల రాంనాథ్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో భారతదేశం ప్రపంచం వైపు చూస్తుండే నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగింది అభివృద్ధితో పాటు అనేక రకాల పథకాలు చేసి కఠినమైన చట్టాలను ప్రవేశ పెట్టడమే కాకుండా వాటిని అమలు చేసి దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం  చేయడం జరుడుదున్నది ఎప్పుడు లేనటువంటి విధంగా తెలంగాణ రాష్ట్రం గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతున్నది అన్ని వర్గాల ప్రజలకు సబ్కా సార్,సబ్కా వికాస్ నినాదంతో చిత్త చివరిలో ఉన్నటువంటి ప్రజలకు కూడా అంత్యోదయ పథకం ద్వారా అన్ని వర్గాలకు కేంద్ర ప్రభుత్వం లబ్ధిచేకూరడం జరుగుతున్నదని, దేశంలో మూడోసారి మోడీని గేల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పొలాస గోవర్ధన్ తాజా మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ముత్యంరెడ్డి బూత్ కమిటీ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్పై విమర్శలు చేసే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** బి.ఆర్.ఎస్ హయాంలో అక్రమ భూకబ్జాలకు పాల్పడి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న బి.ఆర్.ఎస్ నాయకుల భూకబ్జాల బాగోతాన్నా అతిత్వరలో బయట పెడతామని ఎన్.ఎస్.యు.ఐ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంబడి.రాకేష్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో బి.ఆర్.ఎస్ నాయకులు చేసిన భూకబ్జాల బాగోతం అతిత్వరలో బయటకు ఆధారాలతో సహా రానుందని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ వినూత్నమైన సంక్షేమ పథకాలు కార్యక్రమాలతో దూసుకెళ్తుండగా చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు.తమ పరిపాలన కాలంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చు కునేదుకే ఈ తరా వ్యవహారాలకు బీఆర్ఎస్ నాయకులు పాల్పడుతుండటం శోచనీయమన్నా.నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు చేసినందుకు ఆక్రమణలు,అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరకు చెందిన విధంగా సృష్టించడం జరుగుతుందని తెలిపారు.

## విల్డ్ ఆశించిన మొక్కజొన్న పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** దిలావర్పూర్ మండల గుండంపల్లి గ్రామంలో విల్డ్ ఆశించిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి స్రవంతి పరిశీలించడం జరిగింది ప్రముఖ కంపెనీ నూజివీడు సీడ్స్ విన్నర్ అనే రకం గ్రామంలో సుమారు ఏడువందల ఎకరాలకు పైబడి మొక్కజొన్న సాగుచేసారు మొక్కజొన్న దిగుబడి సరిగా రాకపోవడంతో రైతులు సష్ట పోయామని వాపోతున్నారు.అరగాలం పండించే పంట చేతుకు రాకపోవడం తో రైతులు లబోదిబోమంటున్నారు.స్థానిక మండల వ్యవసాయ అధికారి స్రవంతికి వినతి పత్రం అందచేశారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు ఆమె రైతులతో మాట్లాడుతూ పై అధికారులకు,కంపెనీ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తగిన చర్యలు తీస్కోని రైతులకు తగిన న్యాయం చేస్తామని రైతులు అధైర్యపడొద్దని తెలిపారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్

**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల కేంద్రంలోని భోథ్ ఎఎమ్సి,పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ కిషోర్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కనీసం మద్దతు ధర 5440/కు శనగలను కోనుగోలు చేస్తుందని,రైతులు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ నేరడిగొండ చైర్మన్ కిషోర్, బారే నాగభూషనం తదితరులున్నారు.

## ఖానాపూర్ లో నీటి ఎద్దడి రానివ్వను

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపాలిటీలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని పద్మావతి నగర్,ఏడవ వార్డులో,బోరు మోటర్ చెడిపోయి,త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, స్థానిక కౌన్సిలర్ కిషోర్ నాయక్ సూచన మేరకు,వెంటనే బోరు రిపేర్ చేయించి సమస్య పరిష్కరించినట్లు,చైర్మన్ తెలిపారు.పట్టణంలో ఇంకా ఎక్కడ నీటి సమస్య ఉన్నతమ దృష్టికి తీసుకురావాలని, ఆయన సూచించారు.ఈ సందర్భంగా, కౌనిలర్ కిషోర్ నాయక్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఏఈ తిరుపతి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు న్మిల రమేష్, మున్సిపల్ సిబ్బంది.తదితరులు ఉన్నారు.